# సీమ వార్త
తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4    ఆదివారం 14 జూన్ 2026


## జల కళ కై... చెరువులను సిద్ధం చేద్దాం.

....జిల్లాలో నీటి వనరుల ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నత స్థాయి సమీక్ష

....పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

.....శ్రీ సత్యసాయి జిల్లా నుండి హాజరైన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి జూన్ 13:సీమ వార్త



శనివారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుండి జిల్లాలో నీటి వనరుల ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం వర్చువల్ గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్.రాష్ట్రంలో సాగునీరు, తాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడం మరియు జల వనరుల సమర్థవంతమైన నిర్వహణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ ప్రాధాన్యత కలిగిన సమావేశంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ , సీఏడీఏ కమిషనర్ ప్రశాంతి , ఈఎన్సీ అన్ని ప్రాంతాల చీఫ్ ఇంజనీర్లు , భూగర్భ జలాల డిప్యూటీ డైరెక్టర్ మరియు పంచాయతీ రాజ్ - గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ పాల్గొన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ఈ సమీక్షలో పాల్గొని జిల్లాకు సంబంధించిన వివరాలను సమర్పించారు.నిర్దేశిత కాలపరిమితి ప్రకారం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, కాల్వల మరమ్మతులు మరియు అనుసంధాన పనులను గడువులోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులు, కుంటలను జలకళతో నింపేలా గ్రామస్థాయి నుండి ప్రణాళికలు సిద్ధం చేయాలని, భూగర్భ జలాల మట్టాన్ని మరింత పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.జలవనరుల శాఖ, పంచాయతీ రాజ్, మరియు భూగర్భ జలాల విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ తాగునీటి మరియు సాగునీటి సరఫరాకు, సాగునీటి విడుదలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.









## కోట్లాది మంది హృదయాలలో....
# బాలు గానం పదిలం..!!

.....ఘనంగా గానగంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు

....ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, జూన్ 13:సీమ వార్త.

పుట్టపర్తి పట్టణంలోని గణేష్ సర్కిల్ వద్ద గల సాయిరాం ఫంక్షన్ హాల్ నందు గానగంధర్వుడు, పద్మశ్రీ, పద్మవిభూషణ్ డా. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం (ఎస్.పి.బి) జయంతి ( జూన్ 4) సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం "మ్యాజిక్ వాయిస్ ఆఫ్ ఎస్ పి బి " సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతీయ చలనచిత్ర సంగీత ప్రపంచంలో ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వేలాది పాటలతో కోట్ల మంది హృదయాలను గెలుచుకున్న ఆయన గాత్రం అమరమని, ఇలాంటి సంగీత విభావరి కార్యక్రమాల ద్వారా ఆయన జ్ఞాపకాలను సజీవంగా ఉంచడం అభినందనీయమని పేర్కొన్నారు.

డి.ఆర్.ఓ పాకాల కొండయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గాయనీ గాయకులు డిఆర్ఓ పాకాల కొండయ్య, జెస్సి (విజయవాడ), శ్రీ రామచంద్రరావు మరియు జి. సుధారాణి ఎస్.పి.బి ఆలపించిన అమర గీతాలను పాడి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.ఈ సంగీత రసజ్ఞుల విభావరి కార్యక్రమానికి జిల్లా అధికారులు, కళాకారులు, కళాభిమానులు, ఎస్.పి.బి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# మహిళల చదువుతోనే బలమైన సమాజం

....ఆపరేషన్ దండయాన్ లో మాజీ మంత్రి పల్లె, ఎస్పి సతీష్ కుమార్.

....దండయాన్ ర్యాలీకి అపూర్వ స్పందన.



## కెంపెగౌడ ఎందరికో ఆదర్శం



...., ఆయన విగ్రహ ఏర్పాటు స్ఫూర్తిదాయకం,

....ఒక్కలిగా కుల బాంధవులకు కెంపెగౌడ స్ఫూర్తి.

.... విగ్రహ ఆవిష్కరణ పాల్గొన్న... పీఠాధిపతి నిర్మలానంద స్వామి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

# ఉషశ్రీ నీ అనకొండ ఆటలు సాగనీం..!!





.... మాజీమంత్రి ఉషశ్రీ మంత్రి సవితము పై చేసిన వ్యాఖ్యలపై దుమారం.

.... సవితమ్మది మచ్చలేని నాయకత్వం... ఉషమ్మ నాయకత్వం అవినీతిమయం.

... ఉషశ్రీ వ్యాఖ్యలను ఖండించిన మండల టిడిపి శాఖ.

..... మాజీ మంత్రిపై ఫైర్ ఐన.....మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి.

గోరంట్ల జూన్ 13 సీమ వార్త.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ పై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైసిపి నేత ఉషశ్రీ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి ఉషశ్రీ చరన్ రాజకీయ జీవితమే ఒక అరాచకం ఒక అవినీతి మయం అనే దానికి నిదర్శనం ఆమె కళ్యాణదుర్గం నుంచి పెనుగొండకు రావడమేనని మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆరోపించారు. పెనుకొండ నియోజకవర్గంలో సొంత ట్రస్ట్ నుంచి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన ఘనత మంత్రి సవితమ్మ కి దక్కుతుందని ప్రజాధరణ ను చూసి ఉరవలేక ఉషశ్రీ ఆధారాలు లేని ఆరోపణ చేస్తుందని, ఆమె రాజకీయానికి కోసమే ఈ ఎత్తుగడ అని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజక వర్గంలోని మద్యం దుకాణాల వ్యాపారాల్లో మంత్రి సవితమ్మకు ఎలాంటి ప్రమేయం లేదని ఉషశ్రీ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని హస్త కళల స్టేట్ డైరెక్టర్, వైన్ షాప్ యజమాని సోమశేఖర్ తెలిపారు.గత ప్రభుత్వంలో ఉషశ్రీ చేసిన అవినీతి కోట్లలో ఉందని అందుకు ఆధారాలు సైతం ఉన్నాయని, సవితమ్మ ఈ రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిపై కరపత్రం విడుదల చేశామని సందేహాలు ఉంటే చర్చకు రావాలని నాగే నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీధర్, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మీపతి,గిరిధర్ గౌడ్, అజంతుల్లా, రఘునాథ్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, రవి మోహన్, రవీంద్ర నాయక్, ఆగిసం నాగరాజు, కాగానపల్లి వెంకటేష్,శ్రీకాంత్, సలీం, సుభహన్, రోహిత్, మునిస్వామి, కమ్మవారిపల్లి వెంకటేష్, డీలర్ త్యాగ, కుమ్మర ఈశ్వర, కసిరెడ్డిపల్లి శంకర, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయి గుడి నిర్మాణానికి రూ, 50 వేల విరాళం.

.... ఔదార్యం చాటుకున్న... తాడిమర్రి మండల టీడీపీ కన్వీనర్ కూచి రాము.

బత్తలపల్లి జూన్ 13 సీమ వార్త.

మండల కేంద్రమైన బత్తలపల్లిలోని అనంతపురం జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న షిరిడి సాయిబాబా ఆలయానికి భక్తులు, దాతలు ఉదారంగా విరాళాలు అందజేస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా తాడిమర్రి మండల తెలుగుదేశం కన్వీనర్ కూచి రామ్మోహన్ నాయుడు( కూచి రాము) రూ.50,116/- నగదును విరాళంగా షిరిడి సాయి సేవా సంఘం సభ్యులకు అందజేసి తమ దాతృత్వాన్ని



చాటుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతలు అందించిన విరాళాలను స్వీకరించిన ఆలయ కమిటీ సభ్యులు వారి సేవాభావాన్ని అభినందించారు. షిరిడి సాయి ఆశీస్సులు దాతలకు, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. బత్తలపల్లిలో నిర్మితమవుతున్న ఈ ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారనుందని, ఆలయ నిర్మాణం పూర్తయ్యేందుకు మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు దాతలు అందించిన ఆర్థిక చేయూతతో నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముళ్లగూరు అయ్యప్ప, మదనాపు కొండన్న, వరిమడుగు ధర్మేంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి..

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకుల పిలుపు

ధర్మవరం రూరల్ జూన్ 13 సీమవార్త :

ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని రౌండ్ టేబుల్ సమావేశంను ధర్మవరం స్థానిక బ్రహ్మంగారి గుడిలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, జిల్లా చేనేత కన్వీనర్ దేవిరమణ లు అధ్యక్షత వహించడం జరిగింది . ముందుగా నేతన్న విగ్రహానికి పూలమాలవేసి ధర్నా కరపత్రాలను విడుదల చేసి అనంతరం రౌండ్ టేబుల్ సమావేశం ప్రారంభించారు.ఈ సమావేశానికి చేనేత సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, పూర్ణచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు అమీర్ భాషా, వైసిపి చేనేత నాయకులు గడ్డం రంగా,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుంపర్తి పరమేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా



కాలయాపన చేయడం దారుణం అన్నారు. ఆగస్టు 7 చేనేత దినోత్సవం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేనేత కార్మికులకు నేతన్న భరోసా 25 వేల రూపాయల పథకాన్ని అమలు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న చేనేతకు జీఎస్టీ ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు పింఛన్ పథకం అమలు చేస్తామని, ఎందుకు చేపట్టలేదని వారు ప్రశ్నించారు. ఉచిత కరెంటు మాత్రమే ఇచ్చి సర్దుబాటు చేస్తున్నారని చేనేత పరిశ్రమపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 22వ తేదీన సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో చేనేత నాయకులు, అన్ని ప్రజా



సంఘాల నాయకులు, చేనేత కార్మికులు హాజరై ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్, సిపిఎం నాయకులు ఎస్ హెచ్ బాషా, చేతి వృత్తిదారుల సంఘం నాయకులు చెన్నంపల్లి శ్రీనివాసులు, చేనేత సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఖాదర్ బాషా, హరి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శిలా నారాయణస్వామి, నాగరాజు, జెవివి జిల్లా కార్యదర్శి లోకేష్,, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకల రాజా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, లాయర్స్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్, చేనేత నాయకులు పాలగిరి శ్రీధర్, సంకారపు రాజా, కొండ,మల్లికార్జున, మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, చేనేత కార్మికుల పాల్గొన్నారు.

## కొండ్ల రమేష్ మీ మిత్రుల ఆశీస్సులు.

తనకల్లు జూన్ 13, సీమ వార్త న్యూస్..



వందేమాతరం టీమ్‌లో క్రియాశీల సభ్యుడిగా, గెమే నాయక్ తండా పంచాయతీ వాసిగా, సమాజ సేవనే తన ధ్యేయంగా భావిస్తూ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే మహోన్నత వ్యక్తి కొండ్ల రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు. పంచాయతీలో ఏ పండుగ జరిగినా ముందుండి సహాయం చేయడం, పేదింట్లో శుభకార్యాలు జరిగినప్పుడు తన వంతు చేయూత అందించడం, ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం, మరణాలు సంభవించిన కుటుంబాలకు అండగా నిలవడం మీ గొప్ప మనసుకు నిదర్శనం. తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని అవసరంలో ఉన్న పేద ప్రజల కోసం ఖర్చు చేస్తూ, వారి కష్టాల్లో భాగస్వామిగా నిలిచే మీ సేవా తత్వం అందరికీ ఆదర్శప్రాయం. బంజారా సమాజంలో సేవా గుణం, మానవత్వం, దాతృత్వంతో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తిగా మీరు అందరి హృదయాలలో స్థానం సంపాదించుకున్నారు. గ్రామాభివృద్ధి, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు, యువతకు ప్రోత్సాహం అందించడంలో మీ సహకారం ఎల్లప్పుడూ ప్రశంసనీయమే. అమ్మవారి మరియు భగవంతుని ఆశీస్సులతో మీరు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో నిండి నూరేళ్లు జీవించాలని, ఇలాగే మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల ప్రేమాభిమానాలను పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.అని మండలప్రజలు జన్మదిన శుభాకాంక్షలు కొండ్ల రమేష్ కు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో వందేమాతరం టీం సభ్యులు బాగేపల్లి అశోక్, సుబ్బయ్య, హరీష్,కార్తీక్, శ్రీనాథ్, సంకు వెంకటరమణ,సద్దగంట్ల విశ్వనాథ్,బక్కసం నవీన్, బాలకృష్ణ, శీనప్ప, శివ, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కూత వేటలో ఉన్న... పట్నానికి రాలేకపోతున్నాం.

.... మంత్రి సవితమ్మకు మొరపెట్టుకున్న... గంగాదేవి పల్లి గ్రామ ప్రజలు.

గోరంట్ల జూన్ 13 సీమ వార్త.



గోరంట్ల మండల కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న మా గ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్లాలంటే సరైన దారి లేక ప్రయాణం నరకయాతనంగా మారిందని గంగాదేవి పల్లి గ్రామ ప్రజలు మంత్రి సవితమ్మకు మొరపెట్టుకున్నారు.
గామానికి చెందిన పలువురు శనివారం పెనుగొండలోని మంత్రి కార్యాలయంలో సవితమ్మ ను కలసి వినతి పత్రాన్ని అందచేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూదిలి పంచాయతీ పరిధిలోని గంగాదేవి పల్లి నుంచి సింగిరెడ్డిపల్లి వరకు ఐదు కిలోమీటర్ల మేర రోడ్డు అభివృద్ధికి నోచుకోలేదని గత 20 ఏళ్లుగా అలాగే ఉందని ఈ రోడ్డు ద్వారా మండల కేంద్రానికి చేరుకోవాలంటే ప్రయాణం ప్రమాదకరంగా మారుతుందని, 108 వాహనాలు సైతం సకాలంలో గ్రామానికి రాలేకపోతున్నాయని, 2014 నుంచి 2019 వరకు ఈ రహదారి ఏర్పాటుకు పనులు ప్రారంభించారని అయితే అంతలోనే ఆగిపోయాయని గ్రామస్తులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో నంజిరెడ్డి, హరినాథ్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి,కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో... ఉచిత కంటి,దంత వైద్య శిబిరం.

.... వైద్య పరీక్షలతో పాటు... 50 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేత.



గోరంట్ల జూన్ 13 సీమ వార్త.



గోరంట్ల మండల కేంద్రంలోని ఆరోమా కంటి హాస్పిటల్‌లో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి మరియు దంత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బొగ్గు సురేష్ (కంటి వైద్య నిపుణులు) మరియు డాక్టర్ అఖిల (డెంటల్ సర్జన్) పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు.శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలకు కంటి మరియు దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన 50 మంది లబ్ధిదారులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ బైసాని శ్రీనివాస్ గుప్తా, విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు అన్నపూర్ణ ఆదినారాయణ, విశ్వ హిందూ పరిషత్ జిల్లా సేవ ప్రముఖ్ కేశవరెడ్డి, బజరంగ్ దళ్ జైసింహ, మాతృశక్తి అరుణమ్మ, ముఖ్య అతిథిగా ఎంఆర్వో చలపతి , రిటైర్డ్ ఈతమానం విజయసింహ, ఓం శక్తి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన వారు సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు చేరువ కావాలనే లక్ష్యంతో విశ్వ హిందూ పరిషత్ తరచూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. శిబిరానికి సహకరించిన వైద్యులు, సేవకులు మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వన్నప్ప మృతికి నివాళులు అర్పించిన....టీడీపీ నాయకులు

గోరంట్ల, జూన్ 13 సీమ వార్త



గోరంట్ల పట్టణం లోని రిటైర్డ్ వెటర్నరీ ఉద్యోగి, ఎరుకల సంక్షేమ సంఘం గోరంట్ల మండల గౌరవ అధ్యక్షుడు వన్నప్ప అనారోగ్యంతో మృతి చెందారు, ఈ సంఘటన తెలిసిన వెంటనే టీడీపీ సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా,నాగే నాయక్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్,మాజీ వార్డు సభ్యులు నాగరాజు, మునిస్వామి తదితరులు పాల్గొని, ఘన నివాళులు అర్పించారు, అలాగే వారి కుటుంబ సభ్యుల కు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన శని త్రయోదశి కార్యక్రమ వేడుకలు.

- శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయ కమిటీ.

ధర్మవరం జూన్ 13 సీమ వార్త ;






ధర్మవరం పట్టణంలోని శ్రీనివాస నగర్ లో గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, భార్య నాగరత్నమ్మ లు అర్చకులు రాజేష్ ఆచార్యులు చేతుల మీదుగా వివిధ వేద మంత్రాలుచే విగ్నేశ్వర, నవగ్రహ, లక్ష్మీనారాయణ, ఆంజనేయ, సుబ్రహ్మణ్య హోమాలు నిర్వహించారు. తదుపరి శనీశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకాలు తైలాభిషేకము శనేశ్వర స్వామి మూల మంత్రముతో 108 హోమాలు కూడా నిర్వహించడం జరిగింది. తదుపరి పూర్ణాహుతి ,అర్చన మంత్ర పుష్పంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జింక రాజేంద్రప్రసాద్ చెన్నం శెట్టి శ్రీనివాసులు, రమేష్ బాబు, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు



అమరాపురం జూన్ 13 సీమవార్త

మండల కేంద్రంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి ల తనయుడు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు పెట్రోల్ బంక్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎన్ఎం అభిమానులు భారీ సన్మానాన్ని శివకుమార్ యాదవ్ తో పాటు టిడిపియువనాయకుడు కేఎన్ఎం సురేష్ కుమార్ యాదవ్ కు శాలువా పూలమాలలతో నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కేఎన్ఎం అభిమానుల సందడి మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్ కుమార్ యాదవ్, వాదిరాజ్ గుప్తా, దాదు, జి ఎస్ రాజు, మంజునాథ్ యాదవ్, ఎంజారప్ప, లలిత్ కుమార్, మంజు, వీరలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## పార్శల్ హబ్బును ప్రజలు, వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోండి

- పట్టణ ప్రధాన తపాలా పోస్ట్మాస్టర్ భాను కుమార్

ధర్మవరం రూరల్ జూన్ 13 సీమవార్త :



పార్సల్ హబ్బును ప్రజలు, వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రధాన తపాలా పోస్ట్మాస్టర్ భాను కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు వస్తువులను వేగంగా సురక్షితంగా పంపే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాక ఈ పార్సల్ హబ్ ద్వారా ఇంటి వద్దకే సరఫరా కూడా చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పోస్టల్ శాఖ ఆధునిక సాంకేతికతో పార్సల్ హక్కులను ప్రవేశపెట్టిందని తెలిపారు. దీంతో వస్తువుల వర్గీకరణ రవాణా పంపిణీ మరింత వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ట్రాకింగ్ సౌకర్యం ద్వారా పార్సెల్ స్థితిని కూడా తెలుసుకొనే అవకాశం ఉందని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఇంటర్నేషనల్ పార్సల్ సౌకర్యముతోపాటు పాస్పోర్ట్ వసతి కూడా ఉందని తెలిపారు. కావున ఇటువంటి మంచి అవకాశమును ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, ప్రైవేట్ సంస్థలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## తోలు బొమ్మల కళాకారునికి సంగీత నాటక అకాడమీ అవార్డు

ధర్మవరం రూరల్ జూన్ 13 సీమవార్త :



మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారుడు షిండే చిదంబర రావు కు సంగీత నాటక అకాడమీ అవార్డుకు ఎంపికయ్యారు. వీరు ప్రదర్శన కలల రంగంలో ప్రతిష్టాత్మక సంగీత నాటక ఫెలోషిప్ అవార్డులను 2024-25 కు గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వాటికి సంబంధించిన ఉత్తర్వులను అకాడమీ కార్యదర్శి రాజుదాస్ జారీ చేయడం జరిగింది. దీంతో చిదంబర రావు తన కష్టమునకు కృషికి ఈ అవార్డు దక్కింది. వీరు ఇదివరకే పలు జాతీయ అవార్డులు డాక్టరేట్ అందుకున్నారు. దాదాపు 40 సంవత్సరాలకు పైగా భారతదేశము, ఇతర దేశాలలో తోలుబొమ్మల ప్రదర్శన చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చిదంబర రావు మాట్లాడుతూ తనకు సంగీత నాటక అకాడమీ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డు నా కష్టానికి ఫలితం అని తెలుపుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం పర్యటన వివరాలు




ధర్మవరం రూరల్ జూన్ 13 సీమవార్త :

ఆరోగ్య శాఖామంత్రి, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ జూన్ 14, జూన్ 15 రెండు రోజులపాటు ధర్మవరం నియోజకవర్గంలో పర్యటించనున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 14 (ఆదివారం): ఉదయం 09:00 గంటలకు ధర్మవరం పట్టణం, గిర్రాజు కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించుట, ఉదయం 11:00 గంటల నుండి ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజల సమస్యల కొరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. తదుపరి జూన్ 15 (సోమవారం):ఉదయం 06:00 గంటలకు ధర్మవరం పట్టణం, కాలేజ్ గ్రౌండ్ నందు యోగా కార్యక్రమంలో పాల్గొనుట,ఉదయం 10:00 గంటలకు ధర్మవరం పట్టణం, ఎల్.సి.కె పురం నందు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దివ్యాంగులకు ఉచిత ఉపకర్ణములు పంపిణీ కార్యక్రమం,ఉదయం 11:30 నిమిషాలకు పోతులనగేపల్లిలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వేరుశనగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనుట,మధ్యాహ్నం 2:30 నిమిషాలకు ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొనుట, మధ్యాహ్నం 3:30 నిమిషాలకు ధర్మవరం పట్టణం, కాలేజ్ గ్రౌండ్ నందు జరుగుతున్న పురుషుల రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంటులో పాల్గొంటారు అని తెలిపారు. కావున ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఈ పర్యటనలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# విద్య ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కు: న్యాయమూర్తి సిద్ధలింగ ప్రభు

- బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ర్యాలీ ప్రదర్శన

బళ్లారి, జూన్13 సీమవార్త :



బాలిక లేదా బాలుడు - ఎవరైనా సరే, ప్రతి బిడ్డకూ ప్రాథమిక విద్యను పొందే హక్కు ఉంది. ఏ కారణం చేతనూ ఎవరూ ఆ హక్కును వారి నుండి దూరం చేయకూడదని ప్రధాన జిల్లా సెషన్స్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ చైర్మన్ సిద్ధలింగ ప్రభు అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలోని పాత జిల్లాధికారి కార్యాలయ ఆవరణలో 'బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి బిడ్డకూ విద్య అనేది ప్రాథమిక హక్కు. బాల కార్మిక వ్యవస్థను అరికట్టడానికి మరియు పిల్లలకు విద్యను అందించడానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకాల ద్వారా ప్రతి బిడ్డకూ తప్పనిసరి ప్రాథమిక విద్య అందేలా చూడటం ప్రతి పౌరుడి మరియు సమాజం యొక్క బాధ్యత అని చెప్పారు. గతంతో పోలిస్తే ఇటీవలి కాలంలో బాల కార్మిక వ్యవస్థ గణనీయంగా తగ్గింది. అయినప్పటికీ, సమాజం నుండి ఇది పూర్తిగా అంతరించలేదు. నేటికి సమాజంలోని కొన్ని ప్రాంతాల్లో పిల్లలను పనుల్లో వినియోగిస్తున్నారు; ఇవి చట్టం దృష్టికి రాకుండా లేదా చట్టాన్ని ఉల్లంఘించి జరుగుతున్నాయి. అటువంటి ప్రదేశాలను గుర్తించి, అక్కడ పనిచేస్తున్న పిల్లలను కనిపెట్టి, వారిని బాల కార్మిక వ్యవస్థ నుండి విముక్తి చేయాలి. ఆ తర్వాత, వారిని విద్యా ప్రవంతిలో చేర్చడమే మన ప్రధాన లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పౌరులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. తద్వారా వారు స్వయం సమృద్ధిని సాధించి, సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అదనపు జిల్లా కలెక్టర్ మహమ్మద్ జుబైర్ ఎన్. మాట్లాడుతూ, బళ్లారి జిల్లా పరిశ్రమలు, ఇటుక బట్టీలు మరియు దినసరి కూలీ పనుల రంగాలలో ప్రత్యేకత కలిగి ఉందని, అటువంటి ప్రదేశాలలో పిల్లలను పనుల్లో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. పిల్లలను పాఠశాలలు మరియు కళాశాలలకు పంపడానికి బదులుగా వారిని కార్మికులుగా మారుస్తుండటం చాలా బాధాకరమని ఆయన అభిప్రాయపడ్డారు. గత ఏడాది కార్మిక శాఖ, వివిధ శాఖలతో కలిసి డజన్ల కొద్దీ ప్రదేశాలలో దాడులు నిర్వహించి సుమారు 58 మంది బాల కార్మికులను రక్షించింది. రక్షించబడిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం ద్వారా, వారు భవిష్యత్తులో ఉత్పాదక శక్తి కలిగిన పౌరులుగా ఎదగడానికి సహాయపడే అభినందనీయమైన పని జరిగిందని ఆయన అన్నారు. 14 నుండి 18 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలెవరైనా ఎక్కడైనా కూలీలుగా పనిచేస్తుండటం గమనిస్తే, ఆ విషయాన్ని వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలి. పిల్లలను రక్షించడం అనేది కేవలం సంబంధిత శాఖ బాధ్యత మాత్రమే కాదు, అది మనందరి బాధ్యత. వారిని పాఠశాలలు కళాశాలలకు పంపడంలోనూ, దేశానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలోనూ అందరూ సహకరించాలని ఆయన కోరారు.

అదే సమయంలో, 'చిగురు కళా బృందం'కు చెందిన హులుగప్ప సంగడిగ బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా అవగాహన కల్పించే పాటలను ప్రదర్శించారు.

అనంతరం, పాఠశాల విద్యార్థులతో కూడిన ఒక ర్యాలీ జిల్లాధికారి కార్యాలయ ప్రాంగణం నుండి ప్రారంభమై చెన్నప్ప సర్కిల్-బెంగళూరు రోడ్డు-తేరు వీధి మరియు హెచ్.ఆర్. మీదుగా సాగింది. ఇది గవియప్ప సర్కిల్ మీదుగా డాక్టర్ జోలదరాశి దొడ్డనగౌడ రంగ మందిరానికి చేరుకుంది. ఈ ర్యాలీలో విద్యార్థులు అవగాహన కల్పించే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ సభ్య కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి రాజేష్ ఎన్. హోసమనే, బళ్లారి సబ్-డివిజనల్ లేబర్ ఆఫీసర్ సిద్ధప్ప జి. ఖైనుర, మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణ నాయక్ ఎం., జిల్లా బాలల రక్షణ విభాగం అధికారి సింధే నందిని, జిల్లా బాల కార్మిక ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. మౌనేష్, లేబర్ ఇన్స్పెక్టర్లు రమేష్ , పరశురామ్, వివిధ శాఖల అధికారులు, ఎన్‌సిసి అధికారులు, పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలదహాళ్లిలో 3.28 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం:







- ఆక్రమణల తొలగింపునకు జిల్లా యంత్రాంగం చర్యలు

**బళ్లారి, జూన్13:** తాలూకా పరిధిలోని అలదహళ్లి గ్రామానికి చెందిన సర్వే నంబర్ 38/అ పరిధిలోని 'ఇచలహళ్ళి' ప్రాంతంలో ఉన్న 3.28 ఎకరాల ప్రభుత్వ భూమిని జిల్లా యంత్రాంగం శుక్రవారం తన ఆధీనంలోకి తీసుకుంది. ఏడీసీ మహమ్మద్ జుబైర్ నేతృత్వంలో, డీడీఎల్ఆర్ ప్రమోద్, ఏడీఎల్ఆర్ బల్లారప్ప తదితర అధికారుల బృందం జేసీబీ సహాయంతో ఈ ఆక్రమణలను తొలగించింది. అనంతరం, ఆ స్థలం ప్రభుత్వానిదని సూచించే బోర్డును అక్కడ ఏర్పాటు చేశారు. అందిన సమాచారం ప్రకారం, నగరానికి చెందిన ఒక కాంగ్రెస్ నాయకుడు తన పట్టా భూమిలో నిర్మించుకున్న ఫామ్‌హౌస్‌కు ఆనుకుని ఉన్న సుమారు 22 సెంట్ల 'ఇచలహళ్ళి' భూమిని ఆక్రమించి, అక్కడ కాంపౌండ్ వాల్ (కంపౌండ్) నిర్మించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆక్రమిత ప్రాంతాన్ని అధికారులు ఖాళీ చేయించగా, భవనానికి సంబంధించిన కొన్ని భాగాలను తామే స్వయంగా తొలగిస్తామని సంబంధిత వ్యక్తులు జిల్లా యంత్రాంగానికి తెలిపారు. ఇదిలా ఉండగా, పార్కు స్థలాలను ఆక్రమించి వాటిని ప్లాట్లుగా వాడుకుంటున్నారంటూ కొందరు రాజకీయ నాయకులపై ఫిర్యాదులు అందాయి; దీనిపై జిల్లా యంత్రాంగం విచారణ జరుపుతోంది. ఈ ఆక్రమణలలో ఎక్కువ భాగం 'బినామీ' పేర్లతో జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాబోయే రోజుల్లో మరిన్ని ఇలాంటి కేసులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

# ఉషశ్రీ చరణ్ వ్యాఖ్యలపై మండిపడ్డ తెదేపా నాయకులు

-- నోరు అదుపులో పెట్టుకోవాలన్న తెలుగు తమ్ముళ్లు

సోమందేపల్లి జూన్ 13 సీమ వార్త



మంత్రి సవితమ్మపై వ్యక్తిగత వ్యాఖ్యలు మానుకోవాలని మండల తెలుగు తమ్ముళ్లు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ రాష్ట్ర మంత్రి సవితమ్మ గారి గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండనీయమని రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, మండల పార్టీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, పట్టణా అధ్యక్షులు వడ్డే సూరిలు మాజీ మంత్రిపై తీవ్రస్థాయిలో ఇరుచుకుపడ్డారు. ఉషశ్రీ నోరు అదుపులో పెట్టుకోవాలని మీ రాజకీయ ఉనికి కోసం మంత్రి సవితమ్మపై అవాకులు చవాకులు తేలుతున్నారని సవితమ్మ ఆదేశిస్తే నిన్ను పెనుకొండ నియోజకవర్గంలో తిరగనివ్వమని ఘాటుగా హెచ్చరించారు. రాజకీయ విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమేనని అయితే వ్యక్తిగత దూషణలకు పాల్పడటం రాజకీయ హుందాతనానికి విరుద్ధమని పేర్కొన్నారు.సవితమ్మ ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకురాలని ప్రజా సేవలో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నలు అడగాలే గానీ వ్యక్తిగతంగా అవమానించే విధంగా మాట్లాడటం ప్రజలు సహించరని హెచ్చరించారు.వేలాది మందికి అన్న క్యాంటీన్ల ద్వారా భోజనం అందించిన సేవా చరిత్ర సవితమ్మ గారిదని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన నాయకురాలిని విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. ఉషశ్రీ చరణ్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలుగు తమ్ముళ్లు డిమాండ్ చేశారు. మంత్రి బీసీలకు న్యాయం చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంత్రి బ్రాందీ షాపులలో కానీ, మరే ఇతర వ్యాపారాలలో కమిషన్ తీసుకునే వ్యక్తిత్వం కాదని, అటువంటి కమిషన్ లు తీసుకునే అలవాటు నీకు ఉందని, కళ్యాణదుర్గంలో నీ గురించి ఏ ఒక్కరిని అడిగినా చెబుతారన్నారు. నీ ఉనికిని కాపాడుకోవడానికి నియోజకవర్గానికి వచ్చి కల్లిబొల్లి మాటలు చెప్పి ఇక్కడ ఉన్న ప్రజలకు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారన్నారు. కానీ ఇక్కడ ప్రజలు సౌమ్యులని ఇక్కడ అందరూ కలిసిమెలిసి ఉంటున్నామని నీ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ మాలోమాకు విద్వేషాలు కల్పించి రెచ్చగొడుతున్నావన్నారు. నేడు ఎక్కడికెళ్లినా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి నీకు కనపడలేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి, రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, చల్లాపల్లి రామకృష్ణ, క్రిష్టప్ప, సూరి,సిద్ద లింగప్ప, మద్దిలేటి, నరసింహులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుండి వినియోగదారులను చైతన్యం చేస్తాం.

- రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి సురేష్ కుమార్.

పుట్టపర్తి జూన్ 13: సీమ వార్త



గ్రామస్థాయి నుండి వినియోగదారుల చైతన్యమే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జీ సురేష్ కుమార్ తెలియజేశారు. శనివారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని స్థానిక హోటల్ నందు బుక్కపట్నం మండలం వినియోగదారుల సేవా సంఘం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి వినియోగదారులు నష్టపోయినట్లైతే మండల వినియోగదారుల సేవా సంఘాన్ని ఆశ్రయించవచ్చున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలోనూ వినియోగదారుల సేవా సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. బుక్కపట్నం వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా ఆకుల చిన్నప్ప, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ, జాయింట్ సెక్రటరీగా కె వెంకటలక్ష్మి ,కోశాధికారిగా విష్ణ తో పాటు కార్యవర్గ సభ్యులు ఐదు మందిని ఎన్నుకున్నట్లు తెలియజేశారు.

# విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి ఆన్‌లైన్ విద్య అవసరం: 'నాక్ ' ఛైర్మన్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు

బళ్లారి, జూన్13 సీమవార్త:

ఉన్నత విద్య ఆకాంక్షలను సాకారం చేసేందుకు భారత ప్రభుత్వం స్వీయ-వేగంతో కూడిన, మూక్స్ తరహా ఆన్‌లైన్ విద్యా కోర్సులను ప్రవేశపెట్టిందని, విద్యార్థులు తమ జ్ఞానాభివృద్ధి కోసం ఆన్‌లైన్ విద్యా ప్రక్రియకు అలవాటు పడాలని న్యూఢిల్లీలోని నాక్ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం నుంచి ఇక్కడ విజయనగర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఓపెన్ ఆడిటోరియంలో, స్టేట్ అసోసియేషన్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ మరియు విశ్వరివి భాగస్వామ్యంతో ప్రముఖుల సమక్షంలో నిర్వహిస్తున్న 'గ్లోబల్ కాన్ఫరెన్స్ ఆన్ టెక్నాలజీ-బేస్డ్ బిజినెస్ ప్రాక్టీసెస్ అండ్ స్ట్రాటజీస్' అనే రెండు రోజుల సెమినార్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. నాక్ కమిటీ విద్యాసంస్థలలో విద్యా పురోగతికి ప్రాధాన్యత ఇస్తుంది. నాణ్యమైన విద్యను అందించే సంస్థలకు ఇది ప్రతిభ ఆధారంగా గ్రేడ్‌లను ఇస్తుంది. నాక్ అక్రిడిటేషన్‌లో ప్రాథమిక, మాధ్యమిక మూల్యాంకనవ్యవస్థలు ఉన్నాయని, ఆయా ప్రమాణాల ప్రకారం గ్రేడింగ్ ఇవ్వబడుతుందని ఆయన పేర్కొన్నారు. కర్ణాటకలో కళాశాల విద్య, ఉన్నత విద్య బలంగా ఉన్నాయి. విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సులకు నమోదు చేసుకుని, సంవత్సరానికి కనీసం ఒక కోర్సునైనా పూర్తి చేయాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన బెంగళూరులోని థామ్సన్ రాయర్స్ ఏఐ సెంటర్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు చల్లప్పన్ మాట్లాడుతూ, ఏఐ ఎప్పటికీ మానవ శ్రమను దూరం చేయలేదని అన్నారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుంటే ఏ పనీ కష్టం కాదని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన, బళ్లారికి చెందిన, ప్రస్తుతం బెంగళూరులో నివసిస్తున్న ప్రముఖ అకౌంటెంట్ సి.ఎ.కె. గురురాజ్ మాట్లాడుతూ, 20 ఏళ్ల క్రితం నాటి విద్యా వ్యవస్థకు, నేటి డిజిటల్ దృగ్విషయానికి మధ్య ఎన్నో మార్పులు వచ్చాయని అన్నారు. అన్ని రంగాలలో డిజిటల్ వ్యవస్థలు అమలు చేయబడ్డాయి. దీనికి విద్యా రంగం





మినహాయింపు కాదు. సాంప్రదాయ అకౌంటింగ్, ఆదాయపు పన్ను వ్యవస్థలు కూడా రూపాంతరం చెందాయని వ్యాఖ్యానించారు.
స్వయం అధ్యయనం, విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ఆలోచనా శక్తి, సాంకేతిక విద్యను ప్రోత్సహించడం, నైతిక బాధ్యతలను అలవరించడం ద్వారా ఒక వ్యక్తిని మంచి పౌరుడిగా తీర్చిదిద్దవచ్చని చెప్పారు. విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. మునిరాజు మాట్లాడుతూ, కళ్యాణ కర్ణాటక అభివృద్ధి కోసం వివిధ కొత్త కోర్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్యాంపస్‌లో ఒక ఐటీ మరియు బయో ఇన్నోవేషన్ సెంటర్, ఒక స్పోర్ట్స్ అకాడమీని ప్రారంభించనున్నట్లు, అలాగే వచ్చే స్నాతకోత్సవానికి దేశ రాష్ట్రపతిని ఆహ్వానించి ఈ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు జరగనున్నట్లు వెల్లడించారు.
రాణి చన్నమ్మ విశ్వవిద్యాలయం రిటైర్డ్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. రామచంద్రారావు మాట్లాడుతూ, పాఠ్యప్రణాళికలో సాంకేతిక, వృత్తి విద్యా కోర్సులను చేర్చితే విద్యార్థులు ఉద్యోగాలు పొందగలరని అన్నారు. నాక్ అక్రిడిటేషన్ ద్వారా గ్రాంట్లు అందుబాటులో ఉంటే, అన్ని కళాశాలలు నాక్ అక్రిడిటేషన్‌తో ముందుకు సాగుతాయని ఆయన సూచించారు. రాబోయే 10 ఏళ్లలో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకుని విశ్వవిద్యాలయాలు పాఠ్యప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్టేట్ అసోసియేషన్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ బాలకృష్ణ పై మాట్లాడుతూ, "మార్పు అనేది ప్రపంచంలో ఒక స్థిరమైన నియమం. దానికి అనుగుణంగా ముందుకు సాగడం మనందరి కర్తవ్యం" అని అన్నారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతం నుండి కామర్స్, మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్లు, నిపుణులను విశ్వవిద్యాలయాలకు ఆహ్వానించి, వారి ప్రగతిశీల ఆలోచనలను విద్యార్థులకు అందించేందుకు కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన వాణిజ్య, నిర్వహణ రంగాల విశ్రాంత సీనియర్ ప్రొఫెసర్లను సత్కరించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 500 మందికి పైగా ప్రొఫెసర్లు, పరిశోధకులు హాజరయ్యారు.
విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. లోకేష్, ఫైనాన్స్ ఆఫీసర్ స్మృతి కె.జి., విశ్వవిద్యాలయ డీన్లు ప్రొఫెసర్ సద్యోజాతప్ప ఎస్., ప్రొఫెసర్ జి.పి. దినేష్, ఎఫ్‌టిసిసిఎంకె కోశాధికారి డా. ఎం. జయప్ప, కార్యదర్శి లూయిస్ మనోజ్ ఆంబ్రోస్, డా. ఎస్. రమేష్, విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగం అధిపతి డా. రవి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డా. రామచంద్ర, సంకిరణ్ కన్వీనర్ అధ్యక్షుడు డా. హెచ్. రామకృష్ణ, సంకిరణ్ కార్యదర్శి డా. ప్రహ్లాద్ చౌదరి వేదికపై పాల్గొన్నారు. నిర్వహణ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. నిర్మల ఈ కార్యక్రమాన్ని సమర్పించారు. సంఘం కార్యనిర్వాహకులు, విశ్వవిద్యాలయంలోని అన్ని సంస్థల సభ్యులు మరియు డీన్‌లు, విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, పరిశోధన విద్యార్థులు హాజరయ్యారు.

# నాడ ప్రభు కెంపెగౌడ ఆశయ స్ఫూర్తితో నడుద్దాం







- ఓబీసీలో చేర్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి
- డాక్టర్ నిర్మలానంద స్వామీజీ
- పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

అమరాపురం జూన్ 13సీమవార్త

మండల పరిధిలోని మారుమూల వి.అగ్రహారంగ్రామంలో కెంపేగౌడ విగ్రహఆవిష్కరణ, కుంచిటీగ వక్కలిగ గడినాడు సమావేశం, గురువందన కార్యక్రమాన్ని శనివారం భారీ స్థాయిలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆదిచించనగిరి పీఠాధిపతి డాక్టర్ నిర్మలానంద స్వామీజీవిచ్చేయగా మహిళలు పూర్ణకుంభ స్వాగతం పలికారు. వెండిరథం పైఊరేగింపుగా వెళ్లి విగ్రహావిష్కరణ నిర్వహించి అనంతరం ఇంజనీయర్ న రసింహమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో స్వామీజీ మరియు అతిథులు జ్యోతిప్రజ్వలన చేశారు.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రినరసేగౌడ్, ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ వక్కలిగ సంఘం అధ్యక్షుడు అనంతరాజు,వక్కలిగ సంఘం గౌరవాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు ,వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప, జె .రాజు,మాజీ చైర్మన్ నళినిరంగేగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్మలా నందస్వామీజీ మాట్లాడుతూ చరిత్ర సృష్టించిన కెంపేగౌడ స్ఫూర్తితో వక్కలిగ సమాజం నడవాలని, భగవంతుని సృష్టిలో అన్ని వర్గాలు సమానమేనని వృత్తిరీత్యామానవులు సమాజాన్ని నిర్మించుకున్నారని, అన్నివర్గాలకు ఆదర్శంగా వక్కలి గసమాజం నిలిచిందన్నారు. బెంగళూరు నిర్మించిన నాడ ప్రభు ఆశయాలకు అనుగుణంగా పిల్లలను బాగా చదివించాలన్నారు. ఓబీసీ సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో విన్నవించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తిరుపతిలో 20 ఎకరాల్లో మా సంస్థానం ఆధ్వర్యంలో విద్యాసంస్థలను నెలకొల్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక శాతం జనాభా కలిగిన ఒక్కలిగా సమాజాభివృద్ధికి కృషి చేస్తానని కెంపెగౌడ విగ్రహాన్ని మడకశిరలో ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వక్కలిగ లకు అత్యధికంగాసీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఓబీసీ జాబితాలో చేర్పించడానికి కృషి చేస్తానన్నారు. తిరుపతిమాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ కెంపెగౌడ కృషి ద్వారా బెంగళూరు ఏర్పడిందని మడకశిర నియోజకవర్గానికి చెందిన దాదాపు 50 వేల మంది దాకా బెంగుళూరులో ఉపాధి పొందుతున్నారన్నారు. మాజీమంత్రి నరసేగౌడ్ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి చాలా అవసరంమన్నారు. ఒక్కలిగా సంఘంప్రముఖులు అనంతరాజు, హలుకూరు కాంత రాజు లు మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక శాతం ఉన్న వక్కలిగలను ఓబీసీ జాబితాలో చేర్పించడానికి కృషి చేయాలని స్వామీజీకి విన్నవించారు. అనంతరం స్వామీజీకి వ్యవస్థాపకులు గురువందన కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కే ఎన్ పల్లి సురేష్,స్థానిక నాయకులు నవీన్, ధనుంజయ, నాగోనపల్లి మంజునాథ్, సప్లయర్ రఘు,ఎంపిటిసి నాగభూషణ్, టైల్స్ నాగభూషణ్, జయకుమార్ రామచంద్రప్ప, ఉమేష్, టీచర్ యంజారప్ప,కార్యకారి సమితి అధ్యక్షులు జి.వి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు పి.ఉమేష్, కోశాధికారి హెచ్ బీర లింగప్ప, కార్యదర్శి ఎస్ జె నటరాజ్, సహకారి దర్శి డి. జగదీష్ మరియు సభ్యులు , సలహా సమితి సభ్యులు, మీ అగ్రహారం కుంచిటీగ, వక్కలిగ సమాజం సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు

## నేడు విజయవాడలో రాష్ట్ర
# గాండ్ల ప్రజా జేఏసీ ఆత్మీయ సమ్మేళనం

- గాండ్ల కార్పొరేషన్ నూతన కమిటీ ఏర్పాటు, ఐక్యత, హక్కుల సాధన కోసం పోరాటంలో భాగస్వాములు కండి
- ప్రజా జేఏసీ, ఏజీటీయూపీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ పిలుపు

విజయవాడ, జూన్ 13 సీమ వార్త

రాష్ట్రంలోని గాండ్ల తెలికుల సామాజిక వర్గం సమైక్యతను చాటుతూ, గాండ్ల కార్పొరేషన్ కు నూతన కమిటీ ఏర్పాటు, గాండ్ల కులస్తుల సంక్షేమం, హక్కుల సాధన కోసం పోరును ఉధృతం చేసే దిశగా ఆదివారం విజయవాడలో గాండ్ల తెలికుల "ప్రజా జేఏసీ ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమాన్ని గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏజీటీయూపీఎస్ఎస్-ఏపీ) నేతృత్వంలో నిర్వహిస్తున్నట్లు గాండ్ల ప్రజా జేఏసీ, ఏజీటీయూపీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. "సమష్టి పోరాటం.. సామాజిక అభివృద్ధి, కుల ఐక్యతే.. మన శక్తి" నినాదంతో ప్రజా జేఏసీ గాండ్ల తెలికుల ఆత్మీయ సమ్మేళనాన్ని నగరంలోని గాంధీ నగర్లో జిల్లా రిజిస్టార్ కార్యాలయం సమీపం పచ్చా పాపయ్య వీధిలో ఉన్న హోటల్ సన్ స్వేర్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహిస్తున్నామన్నారు.



రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో రాణించేందుకు సమైక్య పోరాటం, కృషి అవసరమని, ప్రభుత్వపరంగా గాండ్ల కులస్తుల సంక్షేమానికి సహకారం పొందడానికి సమైక్యంగా శంఖారావం పూరించడానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని కుల బాంధవులందరూ విజయవంతం చేసి గాండ్ల తెలికుల కులస్తుల ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గాండ్ల తెలికుల కులస్తులందరూ విచ్చేస్తున్నారని, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల్లోని గాండ్ల కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. రాష్ట్ర నాయకులు గిరి శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన ఈ సమ్మేళనానికి రాష్ట్రంలోని పలువురు ప్రముఖ కుల నాయకులు, ఏజీటీయూపీఎస్ఎస్-ఏపీ ప్రతినిధులు విచ్చేస్తున్నారన్నారు. సాధారణ కులస్తులందరికీ, యువతకు పెద్దపీట వేస్తూ నాయకత్వ బాధ్యతలు అప్పగించడానికి ఈ సమ్మేళనాన్ని వేదికగా చేస్తున్నామన్నారు.

## ఎస్ఐఆర్ పై బిఎల్వోలకు అవగాహన కల్పించిన జాయింట్ కలెక్టర్



లేపాక్షి జూన్ 13 సీమ వార్త :

లేపాక్షి గ్రామపంచాయతీ పరిధిలో ఎస్ ఐ ఆర్ పై శనివారం బిఎల్ వో లు, వివిధ రాజకీయ పార్టీల కన్వీనర్లతో సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా జాయింట్ కలెక్టర్ వారికి ఎస్ ఐ ఆర్ పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా 2002 సంవత్సరంలో ఓటరు జాబితాలో ఓటు హక్కు పొందిన వివరాలు వారి కుటుంబ సభ్యులు గురించి విపులంగా అవగాహన కల్పించారు. బి ఎల్ వో లు పోలింగ్ బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ జాబితాను పరిశీలించాలని, పక్కాగా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి రెడ్డి, బిఎల్వోలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనడం జరిగింది.

## మహిళా సాధికారత కోసం కుట్టుపని శిక్షణా కార్యక్రమం

బళ్లారి, జూన్13 సీమవార్త:



బళ్లారి తాలూకాలోని బళ్లారి నగర జోన్‌లోని బి. గోనాల్ వర్క్ ఏరియాలో ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ప్రాజెక్ట్ (డిఆర్‌డిపి) శుక్రవారం మహిళల కోసం మూడు నెలల ఉచిత కుట్టుపని శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. వరబసప్ప ఆలయం సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా డైరెక్టర్ రోహితాక్ష జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. మహిళలు స్వయం సమృద్ధితో జీవించడానికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు ఆర్థిక సాధికారతకు దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజన్న, శేషన్న, తాలూకా ప్రణాళికా అధికారి బసవరాజ్, కుట్టుపని శిక్షణా ఉపాధ్యాయురాలు బసవరాజేశ్వరి, తాలూకా విజ్ఞానాభివృద్ధి కోఆర్డినేటర్ ఆశా, స్థానిక సేవా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మూడు నెలల శిక్షణ ద్వారా మహిళలు కుట్టుపని నైపుణ్యాలను సంపాదించి, స్వయం ఉపాధి దిశగా అడుగు వేస్తారని నిర్వాహకులు తెలిపారు.

## రాత్రి కురిసిన వాన కి కొట్టుకుపోయిన గీతను వంక లో వెలికి తీసిన ఫైర్ సిబ్బంది,పోలీసు శాఖ

- గీతమ్మ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుమాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర జూన్ 13 సీమ వార్త



పట్టణంలోని బేగార్లపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వెంకటరమణప్ప కూతురు కొడుకు ఇద్దరు కలిసి శు క్రవారం రాత్రి జోరు వానలో మడకశిర నుండి బేకర్లపల్లి గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో ద్విచక్ర వాహనంతో సహా వంకలో చిక్కుకుపోయి గీత అనే మహిళ వంక లో కొట్టుకుపోయింది . తమ్ముడు దివాకర్ వంక లో చెట్టును పట్టుకుని పైకి వచ్చేసాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది, గీతమ్మ శవాన్ని ఫైర్ శాఖ పోలీసు శాఖతో కలిసి బయటికి తీయించారు. గీతమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ నాగరాజు క్లస్టర్ ఇంచార్జ్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాత్రి కురిసిన వానకు వంకలో కొట్టుకుపోయిన మహిళ

మడకశిర జూన్ 13 సీమ వార్త



పట్టణంలోని బేగార్లపల్లి క్రాస్ వద్ద గితమ్మ , అతని తమ్ముడు దివాకర్లు ఇద్దరు ద్విచక్ర వాహనంలో వెళ్తుంటే అదుపుతప్పి రాత్రి కురిసిన వానకు వంక లో మహిళ కొట్టుకుపోయింది.. ఆమె తమ్ముడు దివాకర్ బయటపడ్డాడు .

## రాష్ట్ర స్థాయి కబడ్డీలో సత్తా చాటిన సాయి చైతన్య అకాడమీ

- మహిళా టోర్నీలో 3వ స్థానం... 'బెస్ట్ రైడర్'గా గౌతమి



**తాడిపత్రి, జూన్ 12 సీమ వార్త:** చీరాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఓపెన్ మహిళా కబడ్డీ టోర్నమెంట్‌లో తాడిపత్రికి చెందిన సాయి చైతన్య స్కూల్ ఁ అకాడమీ కబడ్డీ జట్టు తమ ప్రతిభను చాటుకుంది. హోరాహోరీగా జరిగిన పోటీల్లో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లా కీర్తిని ఇనుమడింపజేసింది.

**'బెస్ట్ రైడర్'గా గౌతమి**



అదే టోర్నమెంట్‌లో సాయి చైతన్య అకాడమీ క్రీడాకారిణి గౌతమి అద్భుత ప్రతిభ కనబరిచింది. మెరుపు దాడులతో ప్రత్యర్థి జట్లను హడలెత్తించిన గౌతమి 'బెస్ట్ రైడర్' అవార్డును సొంతం చేసుకుంది. ఆమె ఆటతీరుకు నిర్వాహకులు, క్రీడాభిమానులు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా సాయి చైతన్య స్కూల్ ఁ అకాడమీ చైర్మన్ నారాసింహా కబడ్డీ జట్టును, బెస్ట్ రైడర్ గౌతమిని ప్రత్యేకంగా అభినందించరు. "మన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణం. కోచ్‌ల కృషి, క్రీడాకారిణుల పట్టుదల వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం" అని పాఠశాల కరస్పాండెంట్ నరసింహ తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 20కి పైగా జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నాయి.

## ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థకు నూతన కమిటీ ఎన్నిక

– అధ్యక్షుడిగా వి.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎ.మహబూబ్ బాషా

తాడిపత్రి, జూన్ 13 సీమ వార్త:





తాడిపత్రి కేంద్రంగా పనిచేస్తున్న ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. సంస్థ నూతన అధ్యక్షుడిగా వి.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎ.మహబూబ్ బాషా, కోశాధికారిగా వై.రమేశ్వరరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నూతన కమిటీ ఒక సంవత్సరం పాటు కొనసాగుతుందని తెలిపారు.

**సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తాం: నూతన అధ్యక్షుడు**



ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, "ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తాం. పేద విద్యార్థులకు విద్యాసాయం, ఉచిత పుస్తకాల పంపిణీ, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తాం" అని తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఎ.మహబూబ్ బాషా మాట్లాడుతూ, "సంస్థ సభ్యుల సహకారంతో ఉపాధ్యాయ ఐక్యతకు కృషి చేస్తాం. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యా ప్రమాణాలు పెంచేందుకు మా వంతు సహకారం అందిస్తాం" అని అన్నారు. సమావేశంలో సంస్థ సభ్యులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు

మడకశిర జూన్ 13 సీమ వార్త

పట్టణంలోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం నుంచి ఆర్డీవో ఆఫీస్ వరకు కార్యకర్తలతో నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి హోరాహోరీగా కార్యకర్తల ఉత్సాహంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది . ఈ సందర్భంగా సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ .. చంద్రబాబు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దాదాపు రెండు సంవత్సరాలు గడిచిన పూర్తిగా సూపర్ సిక్స్ అమలు చేయకపోవడం మహిళలకు 1500, నిరుద్యోగులకు 3000, ఇవ్వకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు . నారా లోకేష్ రెడ్డి బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసిన కూడా 2029లో వైకాపా విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని డీఎస్సీలో ఉద్యోగాలు నారా లోకేష్ గారు 15 లక్షలకు ఒక ఉద్యోగం అమ్ముకోవడం జరిగిందని, సూపర్ సిక్స్ అమలు చేయకుండా అమలు చేశామని, నారా చంద్రబాబు నాయుడు సంకలు గుద్దుకోవడం జరిగింది వైయస్సార్ ప్రభుత్వంలో దాదాపు 150 పైగా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల ఖాతాలో జమ చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వంలో, కక్షలు కార్పాన్యాలతో అట్టుడికి పోతుందని, వైఎస్ఆర్సిపి నాయకులను జైలుకు పంపించడం కాకుండా, వారిని పదేపదే ఇబ్బంది పెడుతుందని , పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు మరియు లోకేష్ గారికి వత్తాసు పలుకుతూ ప్యాకేజీ కోసం పనిచేయడం జరుగుతుందని ఈరలక్కప్ప తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగా అధక్షులు రంగే గౌడ్, రాష్ట్ర రైతు కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు హలుకూరు కాంత్ రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర మాజీ డైరెక్టర్ నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా యువ జన ఉపాధ్యక్షుడు తిమ్మరాజు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శులు రంగనాథ్,నరసింహ, జిల్లా యువజన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీరాజ్ ఉపాధ్యక్షుడు చిరంజీవి, తాలూకా యువజన అధ్యక్షులు శేషాద్రి, తాలూకా బూత్ అధ్యక్షులు మల్లికార్జున, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు శివన్న, తాలూకా విభాగ అధ్యక్షుల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్లు, శ్రీరాములు, ఓం కుమార్, త్రిలోక్, సంతోష్, ఎన్టీఆర్ గౌడ్, స్టూడియో శ్రీనివాస్ లు, మడకశిర పట్టణ యువజన విభాగ ఆధ్యక్షులు ఎస్.బాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధను, పట్టణ స్టూడెంట్ అధ్యక్షులు వసీం, పట్టణ వికలాంగుల అధ్యక్షుడు జబివుల, పట్టణ నాయకులు నరసింహ, హరి , రాజశేఖర్, మండల నాయకులు, మండల పంచాయతీరాజ్ అధ్యక్షులు నరేష్ రెడ్డి, మండల రైతు అధ్యక్షుడు దివాకర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు జగదీష్, మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ గౌడ్, మండల యువజన అధ్యక్షుడు హరిప్రసాద్, మండల మైనార్టీ అధ్యక్షులు చాంద్ బాషా, గ్రామపంచాయతీ అధ్యక్షులు, గ్రామపంచాయతీకి సంబంధించిన వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితలను పరామర్శించిన: పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి,

నల్లమాడ:జూన్13(సీమ వార్త):



స్థానిక మండల పరిధిలోని పాతబత్తలపల్లి గ్రామానికి చెందిన సోమగుట్ట రామచంద్రారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ పుట్టపర్తి లోని శ్రీ సత్యసాయి జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని శనివారం పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి రామచంద్రారెడ్డిని,అలాగే కుటాలపల్లి గ్రామానికి చెందిన మాధవరెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగళూరులో ఆస్టర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని, ఆధైర్యపడవద్దని వైసీపీ పార్టీ మీకు అండగా ఉంటుందని, త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి,వైసిపి నాయకులు అంకిరెడ్డి గంగిరెడ్డి,నరసింహమూర్తి, బడా కృష్ణ వర్ధన్ రెడ్డి,సోమగుట్ట అశోక్ రెడ్డి, డాక్టర్ హరినాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చేనేతకు కూటమి చేయూత

– నేతన్నల కష్టాలు తీరేలా... ఆధునిక పరికరాలు పంపిణీ

– 40 లక్షల సబ్సిడీతో 150 మందికి పరికరాలు

– తాడిపత్రిలో లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి, జూన్ 12 సీమ వార్త:



చేనేత కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 లక్షల రూపాయల వ్యయంతో సబ్సిడీ రూపంలో మంజూరు చేసిన ఆధునిక చేనేత పరికరాలను శనివారం తాడిపత్రి మండలంలోని 150 మంది నేతన్నలకు ఆయన పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి లబ్ధిదారులకు స్వయంగా చేనేత పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత ప్రభుత్వ హయాంలో నిరాదరణకు గురైన చేనేత రంగాన్ని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. నేతన్నల కష్టాలు తీరేలా, ఉత్పత్తి పెరిగి ఆదాయం రెట్టింపు అయ్యేలా ఆధునిక పరికరాలు అందిస్తున్నాం" అని తెలిపారు.

**150 కుటుంబాలకు లబ్ధి**

తాడిపత్రి మండలంలో గుర్తించిన 150 మంది అర్హులైన చేనేత కార్మికులకు 40 లక్షల రూపాయల సబ్సిడీతో మగ్గాలు, చిలకలు, అద్దకం పరికరాలు, ఇతర అనుబంధ సామగ్రిని పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి సుమారు 26 వేల రూపాయల విలువైన పరికరాలు అందాయి. ఈ పరికరాలతో నాణ్యమైన వస్త్ర ఉత్పత్తి పెరగడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుందని అధికారులు తెలిపారు. "మా బతుకులు బాగుపడేలా ప్రభుత్వం ఆలోచిస్తోంది. కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి గారు మాకు అండగా నిలిచారు. ఈ పరికరాలతో మా ఉత్పత్తి పెంచి కుటుంబాన్ని పోషించుకుంటాం" అని లబ్ధిదారులు, చేనేత మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

**మరింత చేయూతనిస్తాం: ఎమ్మెల్యే హామీ**

చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తామని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హామీ ఇచ్చారు. "నియోజకవర్గంలో అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం. చేనేత రంగం అభివృద్ధికి మా కృషి నిరంతరం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు, చేనేత సంఘాల నాయకులు, ఎంపీడీఓ, చేనేత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కడప "స్మార్ట్ కిచెన్"లో డా. డి. శ్రీనివాస మూర్తి పరిశీలన -- రేపటి ఆంధ్రప్రదేశ్‌కు ఆదర్శంగా నిలిచే వినూత్న ప్రయోగం!

మడకశిర జూన్ 13 సీమ వార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ ఐఏఎస్ చొరవతో ప్రారంభమైన ఈ స్మార్ట్ కిచెన్, సాంకేతికతను వినియోగిస్తూ వందలాది పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, వేడివేడిగా, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించే వినూత్న నమూనాగా నిలుస్తోంది. సందర్శన సందర్భంగా డా. శ్రీనివాస మూర్తి ఆహార తయారీ విధానం, నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత, ఆహార భద్రత, నిల్వ మరియు రవాణా వ్యవస్థలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం పోషక విలువలు కలిగి ఉండటంతో పాటు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో తయారవ్వాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కడపలో ప్రారంభమైన ఈ స్మార్ట్ కిచెన్ ప్రయోగం విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఉంది. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహార భద్రత కోసం ఇటువంటి ఆధునిక వ్యవస్థలు ఎంతో అవసరం" అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలనే సంకల్పంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, భవిష్యత్తులో రాష్ట్రంలోని పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి కొత్త దిశను చూపనుంది.

## ధర్మవరం చేనేత రంగానికి మంచిరోజులు.

– మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌తో కొత్త అధ్యాయం.

– మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో వేగంగా పనులు.

కేంద్ర బృందం స్థల పరిశీలన .

ధర్మవరం జూన్ 13 సీమ వార్త ;





ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా ధర్మవరం చేనేత రంగానికి ఎన్నో ఏళ్ల కల సాకారం కానుంది అని మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద ధర్మవరం పట్టణంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియలు వేగంగా కొనసాగుతున్నాయి అని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ హ్యాండ్లూమ్స్ విభాగానికి చెందిన ఉన్నతాధికారుల బృందం ధర్మవరాన్ని సందర్శించి, ప్రతిపాదిత క్లస్టర్ స్థలాన్ని డిజైన్‌లను సమీక్షించడం జరిగిందన్నారు. ఈ బృందంలో అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ (హ్యాండ్లూమ్స్) నిపుణ్ పాండే, అసిస్టెంట్ డైరెక్టర్ (మెగా ,స్పెషల్ ప్రాజెక్ట్స్) భరత్ భూషణ్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనాస్ షా తదితరులు పాల్గొన్నారు అని తెలిపారు. ధర్మవరం మార్కెట్ యార్డు ఆవరణలో 9.84 ఎకరాల విస్తీర్ణంలో, సుమారు 38 కోట్ల వ్యయంతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నారు అని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా 14.50 కోట్ల నిధులను మంజూరు చేయగా, అందులో 2.95 కోట్లు ఇప్పటికే విడుదలయ్యాయి అని తెలిపారు. ఈ క్లస్టర్ ద్వారా 10,114 మంది చేనేత కార్మికులు నేరుగా లబ్ధి పొందనుండగా, ప్రత్యక్షంగా , పరోక్షంగా 25 వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి అని తెలిపారు. చేనేత కార్మికులకు తొలి దశలోనే నేరుగా ప్రయోజనం చేకూరేలా కేంద్ర ప్రభుత్వం 90 శాతం గ్రాంట్, లబ్ధిదారుల 10 శాతం వాటాతో ఆధునిక పరికరాలు అందించనుంది అని తెలిపారు. ఇందులో మోటరైజ్డ్ లిఫ్టింగ్ డివైజ్ ఫర్ జాకార్డ్స్, మోటరైజ్డ్ పిర్న్ కమ్ బాబిన్ వైండింగ్ మెషీన్లు, ఆధునిక చేనేత మగ్గాలు, జాకార్డ్ కంప్యూటరైజ్డ్ పంచింగ్ మెషీన్లు, సోలార్ పవర్ సిస్టమ్ ఫర్ జాకార్డ్స్ వంటి పరికరాలు ఇవ్వనున్నారు అని తెలిపారు. ఈ పరికరాలను 5,790 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు అని అన్నారు. దీని ద్వారా నాణ్యమైన పట్టుచీరల ఉత్పత్తి మరింత పెరగనుంది. అదేవిధంగా 5 కోట్ల వ్యయంతో ఆధునిక భవన సముదాయం నిర్మించనున్నారు అని తెలిపారు. డిజైన్ స్టూడియోలో ఆధునిక డిజైన్లు రూపొందించి పట్టు చీరల తయారీదారులకు అందించడంతో పాటు, కొత్త డిజైన్ల రూపకల్పనలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు అని తెలిపారు. అలాగే ఐదు వర్క్ షెడ్లు నిర్మించనుండగా, ఒక్కసారిగా 125 మంది కార్మికులు పట్టు చీరల తయారీ చేసే సౌకర్యం కల్పించనున్నారు అని అన్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించిన అన్ని ప్రక్రియలు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ఏడి రామకృష్ణ, హ్యాండ్లూ అధికారులు, బిజెపి పట్టణ అధ్యక్షులు చంద్ర, ఎర్రజోడు లోకేష్, సతీష్, గిరిరాజు నగేష్, జింక రామాంజనేయులు, సోముల నాయక్, చిన్న లింగమయ్య, గంగాధర్, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫా సైపర్మెత్రిన్ ద్రావణం పిచికారి

లేపాక్షి జూన్ 13సీమా వార్త :



హిందూపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి శివన్న ఆధ్వర్యంలో శనివారం ఆల్ఫా సైపర్మెత్రిన్ ద్రావణంలో పిచికారి చేశారు. వైద్యాధికారుల సూచన మేరకు లేపాక్షి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ వసతి గృహం, నవోదయ విద్యాలయం, మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్, బీసీ వెల్ఫేర్ పాలుర బాలికల వసతి గృహాలు, నాయన పల్లి వద్దన్నా అంబేద్కర్ గురుకులం పాఠశా లలో ద్రావణంలో పిచికారి చేయడం జరిగింది. లేపాక్షి వైద్యాధికారుల సూచన మేరకు ప్రస్తుత విద్యా సంవ త్సరం ప్రారంభం కావడం జరిగిందని, ఆయా హాస్టల్లో విద్యా ర్థులకు దోమల భారీ నుండి రక్షణ కల్పిం చడానికి పిచికారి చేసినట్లు హిందూ పురం మలేరియా సబ్ యూనిట్ అధి కారి శివన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు గోవిందరాజులు, ప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహపరితంగా కొనసాగిన రెండవ రోజు హాకీ క్రీడల పోటీలు.

ధర్మవరం జూన్ 13 సీమ వార్త ;



ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రెండవ రోజు హాకీ క్రీడలు ఉత్సాహపరితంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా ఎర్రజోడు లోకేష్, చౌడేశ్వరి ప్రసాద్, బంధనాతం కిరణ్ , మాల గుండ్ల మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ధర్మాంబా అథ్లెటిక్స్ అసోసియేషన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వజ్రోత్సవాల సందర్భంగా జరుగుతున్న 16వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్ జరుగుతున్నదని నిర్వాహకులు తెలిపారు. రెండవ రోజు 18 టీములు జరగక అందులో 8 టీములు క్వార్టర్స్ కు చేరుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బి సూర్యప్రకాష్ , ధర్మాంబా అథ్లెటిక్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, పళ్లెం వేణుగోపాల్ . ఆర్. డీ.టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికుమార్ , హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్యరాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరీ ప్రసాద్, ఉడుముల రామచంద్ర, ట్రెజరీ అంజన్న, జెన్నే చంద్రశేఖర్ , మారుతి, అముద్దీన్ , కోచ్ హసేన్ , అరవింద్ గౌడ్ పాల్గొన్నారు.



## ఆర్జీయూకేటీ-- ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన నాగార్జున ఈఎం హై స్కూల్ విద్యార్థులు.......

నంబులపూలకుంట: జూన్13 (సీమవార్త):




ఎన్.పీ.కుంటలోని నాగార్జున ఈఎం హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఏస్లావత్ మల్లికార్జున నాయక్, మూడే మంజు నాయక్ ప్రతిష్ఠాత్మక ఆర్జీయూకేటీ,ఐఐఐటీ శ్రీకాకుళంలో ప్రవేశాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఇప్పటికే పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఏస్లావత్ మల్లికార్జున నాయక్ మండల స్థాయిలో ద్వితీయ ర్యాంకు, మూడే మంజు నాయక్ తృతీయ ర్యాంకు సాధించి ప్రతిభ చాటుకున్నారు. తాజాగా ఐఐఐటీ శ్రీకాకుళంలో సీట్లు సాధించడం ద్వారా తమ విద్యా ప్రస్థానంలో మరో మైలురాయిని నెలకొల్పారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల విజయాలు వారి కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని పేర్కొంది. పాఠశాలలో అమలు చేస్తున్న నాణ్యమైన విద్యా విధానం, క్రమశిక్షణ, విలువలతో కూడిన బోధన విద్యార్థుల ఉన్నత విజయాలకు దోహదపడుతున్నాయని తెలిపారు. విద్యార్థుల ఈ ఘన విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించి పాఠశాల ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. నాగార్జున ఈఎం హై స్కూల్ భవిష్యత్తులోనూ విద్యార్థులను ఉన్నత విద్యా అవకాశాల వైపు నడిపిస్తూ, సమాజానికి ఆదర్శవంతమైన పౌరులను అందించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## ఆస్తమా వ్యాధితో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య.......

నంబులపూలకుంట: జూన్ 13 (సీమవార్త):



నంబులపూలకుంట మండల పరిధిలోని గౌకనపేట గ్రామంలో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. మండల ఎస్సై కృష్ణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం, గౌకనపేట గ్రామానికి చెందిన సోమగిరి అమర్తయ్య (58) శనివారం ఉదయం తన ఇంటి సమీపంలో ఉన్న చింత చెట్టుకు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రాథమిక విచారణలో అమర్తయ్య చాలా కాలంగా ఆస్తమా వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసిందని ఎస్సై పేర్కొన్నారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్య కారణంగా జీవితంపై విసుగు చెంది ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## పెద్దపేటలో విషాదం.. దంపతుల గొడవలో భర్త మృతి

యాడికి జూన్ 13 ( సీమ వార్త )



యాడికి మండల పరిధిలోని పెద్దపేట గ్రామంలో శుక్రవారం రాత్రి దంపతుల మధ్య జరిగిన గొడవలో భర్త ప్రసాద్ మృతి చెందినట్లు సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు.సీఐ తెలిపిన వివరాల మేరకు మద్యం మత్తులో ఉన్న ప్రసాద్‌తో భార్య హైమావతికి వాగ్వాదం జరగగా, ఆమె దాడి చేయడంతో అతడు కుప్పకూలిపోయాడని.శనివారం ఉదయం విగతజీవిగా పడివున్న ప్రసాద్ ను చూసిన స్థానికులు పోలీసులకు సమాచా రం అందించారు. మృతుడి బంధువు నాగరాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హైమావతిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.

## ఎస్పీ కార్యాలయం ఎదుట టీడీపీ నిరసనకు భారీగా తరలి రావాలని పిలుపు



యాడికి జూన్ 13 ( సీమ వార్త )

తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ సోమవారం జిల్లా కేంద్రం అనంతపురంలోని ఎస్పీ కార్యాలయం ఎదుట చేపట్టనున్న నిరసన కార్యక్రమంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి యాడికి మండలం నుండి 60 నుంచి 70 వాహనాల్లో టిడిపి నాయకులు ,జేసీ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు సోమవారం అనంతపురంలో జరిగే నిరసన కార్యక్రమానికి భారీగా తరలిరావాలని సమావేశంలో మండల పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆది నారాయణ,సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు,మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం వేడుకల్లో రజిని ట్రస్టు ,రక్త బంధం ట్రస్టు.

- రెండు ట్రస్ట్ లను అవార్డ్ కు ఎంపిక చేసిన రెడ్ క్రాస్ సొసైటీ.

ధర్మవరం జూన్ 13 సీమ వార్త :




ప్రపంచ రక్త దాతల దినోత్సవం వేడుకల్లో ధర్మవరం పట్టణానికి చెందిన రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ సభ్యులకు అవార్డు దక్కింది. సమాజ సేవ కోసం ఉమ్మడి జిల్లాలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ సేవలు చేసినందుకు అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ ఆనంద్ వారి పర్యవేక్షణలో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం జూన్ 14వ తేదీన అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రకటన విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజిని ట్రస్ట్, రక్త బంధం ట్రస్టు వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ, 2025 సంవత్సరం నుంచి 2026 సంవత్సరం వరకు జిల్లాలో వివిధ బ్లడ్ బ్యాంకులకు ఆరు మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. దాదాపు 300 యూనిట్లు రక్తాన్ని సేకరించి వివిధ బ్లడ్ బ్యాంకులకు అందించడం జరిగిందని ముఖ్యంగా డయాలసిస్ బాధితులకు మరియు తలసేమియా చిన్నారుల కోసం ఈ యొక్క రక్తం సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.మేము చేస్తున్న నిస్వార్థ సేవలు గుర్తించి రజనీ ట్రస్టు, రక్త బంధం ట్రస్టు సభ్యులు చిప్పల చంద్రశేఖర్, శ్రీ వాసవి రక్తనిధి ఆర్యవైశ్య యువజన సమస్త అనుబంధ సమస్త కొత్తూరు జూటూరు మహేష్ బాబు,వారికి ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ వారికి ధన్యవాదములు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు

టి సుండుపల్లె జూన్ 13సీమ వార్త



మండలం పరిధిలోని ముడుంపాడు గ్రామం ఎం జె ఆర్ కాలనీ ఆరోగ్యపురములో వెలిసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు శనివారం స్వామివారికి అభిషేకము, పూల అలంకరణ, ధూప దీప నైవేద్యం సమర్పించి మహా హారతి ఇవ్వడం జరిగినదని ఆలయ అర్చకుడు అమ్మనాయక్ తెలిపారు. దేవాలయంలో మహాగణపతి స్వామి వారికి ఆంజనేయ స్వామి వారికి గరుడ స్వామి వారికి తులసి మాతకి పూల అలంకరణ అనంతరం వారికి ధూప దీప నైవేద్యం సమర్పించి మహా హారతి ఇవ్వడం జరిగినదని వచ్చిన భక్తులు తలలీలలు సమర్పించుకున్నారు వారికి గోత్రనామాల తో ఆశీర్వాద వచనాలు ఇచ్చి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా తెలుగు యువత నాయకుడి జన్మదిన వేడుకలు

మడకశిర జూన్ 13 సీమ వార్త



తెలుగు యువత నాయకుడు మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి తనయుడు శివకుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కుంచిటి వక్కలిగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప, టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కేఎస్ పల్లి సురేష్, రొల్ల మండల కో క్లస్టర్ గుడ్డు గుడికి మారుతి ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసప్ప పాలెం నాగరాజు, రవికుమార్ తదితరులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరెన్నో జన్మదిన వేడుకలు శివకుమార్ జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## నేడు మానవత నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

టి సుండుపల్లి జూన్ 13 సీమ వార్త

సుండుపల్లి మండల మానవతా సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు మండల చైర్మన్ గంగిరెడ్డి తెలిపారు. 2026--27 సంవత్సరానికి ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు, సెంట్రల్ కమిటీ సభ్యులు హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేయనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి మరియు ఇతర కార్యవర్గ సభ్యులు తమ పదవుల బాధ్యతలను స్వీకరించనున్నారని చెప్పారు. మానవతా సంస్థ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆయన తెలిపారు.

## వైసీపీ జిల్లా పబ్లిసిటీ వింగ్ సెక్రటరీగా పేరం వెంకటరామిరెడ్డి

యాడికి జూన్ 13 ( సీమ వార్త )



యాడికి మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేరం వెంకటరామిరెడ్డిని వైసీపీ జిల్లా పబ్లిసిటీ వింగ్ సెక్రటరీగా నియమించారు.ఈ మేరకు జిల్లా పార్టీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ సందర్భంగా పేరం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, అలాగే యాడికి మండల పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని వెంకటరామిరెడ్డి తెలిపారు.

## అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటంలో రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం: ఏడిసి మహమ్మద్ జుబేర్

బళ్లారి, జూన్13 సీమవార్త:



అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడటం ద్వారా రెడ్ క్రాస్ సిబ్బంది అందిస్తున్న మానవతా సేవ ఎంతో సంతృప్తినిస్తోందని అదనపు డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ జుబేర్.ఎన్ ప్రశంసించారు. శుక్రవారం నగరంలోని పాత జిల్లా కలెక్టర్ హాలులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బళ్లారి శాఖ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా నిర్వహించిన “ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం” కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెడ్ క్రాస్ సొసైటీ యొక్క ఉన్నత లక్ష్యాలు, సామాజిక సేవ విశిష్టమైనవని పేర్కొన్నారు.. రెవెన్యూ శాఖ సిబ్బంది తమ రోజువారీ ప్రజా పనులలో ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని తగ్గించడంలో యోగా, ప్రాణాయామం, మంచి జీవనశైలి పద్ధతులు ఎంతగానో ప్రభావవంతంగా ఉంటాయని రెడ్ క్రాస్ ఈసీ సభ్యుడు డా. నాగరాజ్ రావు వివరించారు.ఈ సందర్భంగా, సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటున్న రెడ్ క్రాస్ వాలంటీర్లను ముఖ్య అతిథులు సర్టిఫికెట్లతో సత్కరించారు. రెడ్ క్రాస్ కార్యదర్శి ఎం.ఏ. షకీబ్ ఈ కార్యక్రమాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి పోల రాధాకృష్ణ, ఈసీ సభ్యులు ప్రొఫెసర్ కుప్పగల్లు వీరేశ్ మరియు బళ్లారి రెడ్ క్రాస్ ఇతర జీవితకాల సభ్యులు పాల్గొన్నారు.

## మడకశిరలో కళ్యాణమండపం నిర్మాణానికి కృషి చేద్దాం

- నియోజకవర్గ వక్కలిగ సంఘం అధ్యక్షుడు అనంతరాజు

అమరాపురం జూన్ 13సీమవార్త




మడకశిర నియోజకవర్గంలో అత్యధికంగా జనాభా కలిగిన వక్కలిగా సమాజానికి చెందిన కళ్యాణమండపం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని నియోజకవర్గ వక్కలిగ సంఘం అధ్యక్షుడు అనంతరాజు పేర్కొన్నారు. అదేవిధంగా ఓబీసీ జాబితాలో వక్కలిగలను చేర్పించి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉద్యోగాలు పొందడానికి అవకాశం కలుగుతుందన్నారు. కళ్యాణ మండపం ఏర్పాటు చేయడానికి ఐదు లక్షలువిరాళం ప్రకటించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును మరియు లక్ష రూపాయలు విరాళం ప్రకటించిన బిజెపి ఎమ్మెల్సీ చిదానంద గౌడ్ లను అనంతరాజు అభినందించారు. నిర్మలానంద స్వామీజీ ఆధ్వర్యంలో నాడ ప్రభు కెంపెగౌడ ఆశయాలకు అనుగుణంగా ప్రతి గ్రామంలోనూ పిల్లలను బాగా చదివించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు

## క్రిస్టియన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి ‘అరివు’ విద్యా రుణాలు త్వరగా విడుదల చేయాలి

- జి. సుశీల్ దేవిడ్ విజ్ఞప్తి

బళ్లారి, జూన్13 సీమవార్త:



కర్ణాటకలోని క్రైస్తవ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థుల ఉన్నత విద్యకు సహాయపడే లక్ష్యంతో అమలు చేస్తున్న ‘అరివు’ విద్యా పథకం కింద దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు విద్యా రుణాలు పంపిణీలో జాప్యం కారణంగా వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా మంది విద్యార్థులు తమ కళాశాల ఫీజులు, పుస్తకాలు మరియు ఇతర విద్యాపరమైన ఖర్చుల కోసం ఈ పథకం అందించే ఆర్థిక సహాయంపైనే ఆధారపడి ఉన్నారు. గ్రాంట్ల విడుదలలో జరుగుతున్న జాప్యం విద్యార్థుల చదువుపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

అందువల్ల, అర్హులైన విద్యార్థులకు క్రిస్టియన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన ‘అరివు’ పథకం గ్రాంట్లను తక్షణమే విడుదల చేసేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ మహాసభ బళ్లారి జిల్లా అధ్యక్షుడు జి. సుశీల్ దేవిడ్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో, ఆల్ ఇండియా క్రిస్టియన్ మహాసభ జిల్లా విభాగం నాయకత్వంలో, జిల్లా మేనేజర్ నుంకేష్ దేవిడ్ మరియు ఇతర ప్రతినిధులు కర్ణాటక మైనారిటీల అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ అంశాన్ని ప్రాధాన్యతతో పరిగణించి, కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు క్రైస్తవ సంఘాలతో కలిసి న్యాయపరమైన పోరాటం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు పాస్టర్ ఉమేష్, పాస్టర్ హొన్నూర స్వామి మరియు పాస్టర్ జేమ్స్ పాల్గొన్నారు.

## గణేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

అమరాపురం జూన్ 13 సీమ వార్త



అమరాపురం మండల పరిధిలోని విరుపసముద్రం గ్రామంలో మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ కుటుంబ సభ్యులతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు శనివారం ఆత్మీయ కలయిక ఆ కుటుంబంలో ఆనందం చోటుచేసుకుంది. మండల సింగల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్ నివాసానికి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు టీటీడీ బోర్డు మెంబర్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన ఎమ్మెస్ రాజు ఆకస్మికంగా అగ్రహారంలో జరిగే కార్యక్రమానికి వెళుతూ విచ్చేశారు.గణేష్ ఇంటికి చేరుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వారి కుటుంబ సభ్యులతో ఎంతో ఆప్యాయంగా, సరదాగా గడుపుతూ కుశలప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటన స్థానికంగా మరియు పార్టీ శ్రేణుల్లో మంచి సంతోషాన్ని నింపింది.

## రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ కలిసిన కడప జిల్లా తెదేపా శ్రేణులు



సోమందే పల్లి జూన్ 13 సీమ వార్త

రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణను కడప జిల్లా టిడిపి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని కొత్తపల్లి రంగా గృహంలో అడ్వకేట్ భరణి కుమార్ నాయుడు,బండి నరసింహ బాబు మాజీ కార్పొరేటర్, బండారు సత్యనారాయణ టీడీపీ సీనియర్ నాయకులు, అబ్బి శెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర కాపు నాయుడు కలిసి ప్రస్తుతం పార్టీలో నెలకొన్న పరిస్థితులు, కూటమి ప్రభుత్వ విధి విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులకు టిడిపి నేత జెసిబి రంగా సాధరంగా ఆహ్వానించి సత్కరించారు.

## కెంపెగౌడ ఎందరికో ఆదర్శం

మడకశిర జూన్ 13 సీమ వార్త





కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగర అభివృద్ధికి పునాది వేసిన మహనీయుడిగా కెంపేగౌడను గుర్తిస్తారు. ఆయన స్మారకార్థం బెంగళూరులో అంతర్జాతీయ విమానాశ్రయానికి , బెంగళూరు బస్టాండుకు అదేవిధంగా అనేక ప్రదేశాలకు ఆయన పేరు పెట్టబడింది. ఆయన జయంతిని కర్ణాటకలో ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ సత్యసాయి జిల్లా, మడకశిర నియోజకవర్గం, అమరాపురం మండలం, వి. అగ్రహారం గ్రామంలో శనివారం నిర్వహించిన కెంపేగౌడ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో అదిచుంజానగిరి మఠధిపతి నిర్మలనంద స్వామి , మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు , టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కెంపెగౌడ విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టారు, పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కెంపెగౌడ విగ్రహ ఏర్పాటును వైభవంగా చేపట్టారు.ఈ కార్యక్రమంలో కుంచిటి వక్కలుగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప, ఒక్కలిక సంఘం అధ్యక్షుడు అనంతరాజు, హలుకూరు కాంతా రాజు, నియోజకవర్గంలోని ఐదు మండలాల ఒక్కలిక సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళల చదువుతోనే బలమైన సమాజం.




ఓబులదేవరచెరువు (జూన్14)సీమవార్త:
సమాజంలో మహిళలందరూ చదివితేనే బలమైన సమాజం సాధ్యమవుతుందని మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి,ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు.మహిళలు, బాల బాలికల భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ చేపట్టిన ఆపరేషన్ దండయాన కార్యక్రమం స్థానిక ఎస్సై మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీతోపాటు మహిళల రక్షణ పై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి వశిష్ట పాఠశాల వరకు మహిళలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహిళల నుండి అపూర్వ స్పందన లభించింది.ర్యాలీ అనంతరం స్థానిక వశిష్ట పాఠశాలలో మహిళల హక్కు మహిళలకు ప్రత్యేక భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసు డిపార్ట్మెంట్ తీసుకుంటున్న ప్రత్యేక చర్లపై అవగాహన కార్యక్రమం జరిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లెతోపాటు ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ..... బాల బాలికల చదువు కోసం ప్రభుత్వం ఎన్నో ఉచిత పాఠశాలలు, కళాశాలలను ప్రవేశపెట్టిందన్నారు అలాగే వారి ఉన్నత చదువు కోసం ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పించింది అన్నారు.ఈ విషయాన్ని తల్లిదండ్రులు అందరూ గుర్తించి బాలబాలికలను ఉన్నత చదువులు చదివేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మహిళల సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధి కోసం కూడా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు.అలాగే మహిళల భద్రత కోసం ప్రభుత్వం,పోలీసు డిపార్ట్మెంట్ ప్రత్యేక చర్యలు తీసుకుంటూ వారి రక్షణకు ఎల్లప్పుడూ ముందుందన్నారు. ఎక్కడైనా మహిళలు అవమానాలకు గురైతే వారి రక్షణ కోసం పోలీసు వారు ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్లు,ప్రత్యేక యాప్లు రూపొందించారని వీటిని మహిళలందరూ వినియోగించుకోవాలన్నారు.ఎక్కడ అయితే ఆడది గౌరవింప పడుతుందో అక్కడ సిరి సంపదలు విరాజిల్లుతాయన్నారు. కాబట్టి సమాజంలో మహిళపై చిన్న చూపు తగదని వారిని గౌరవించాలని వారు సూచించారు.అనంతరం మహిళల రక్షణ వారిని గౌరవించడం అనే అంశంపై ప్రత్యేక నాటకాలు వేసి చూపించారు. అనంతరం స్థానిక ఎస్సై మల్లికార్జున రెడ్డి,సిబ్బంది ఎస్పీ సతీష్ కుమార్,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు శాలువాలతో సన్మానం చేసి ప్రత్యేక జ్ఞాపికలను అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, స్థానిక మహిళలతోపాటు మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర వశిష్ట పాఠశాల చైర్మన్ శివ శంకర్ రెడ్డి అలాగే పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేరుశనగ పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు






### రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక

### రామగిరిలో విత్తన వేరుశనగ పంపిణీని ప్రారంభించిన సునీత

### వేరుశనగతో పాటు నవధాన్యాలు సాగు చేయాలని సూచన

### పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహణ

**రామగిరి జూన్ 13 సీమ వార్త.** రైతులకు అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాన్ని ఎవరైనా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. రామగిరి మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఆమె విత్తన వేరుశనగ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు ఆమె విత్తన నాణ్యతను పరిశీలించి, విత్తన వేరుశనగను, కందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నియోజకవర్గానికి సుమారు 13వేల క్వింటాళ్ల విత్తన వేరుశనగను కేటాయించగా.. ప్రస్తుతం 5వేల క్వింటాళ్ల వరకు స్టాక్ వచ్చిందన్నారు. రైతులు ఇంకా ఆన్ లైన్ లో తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారని.. రైతుల అవసరం మేరకు ఎంత విత్తనమైనా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒక బస్తా విత్తనం మార్కెట్లో రూ.3036 ఉందని ఇందులో సబ్సిడీ రూ.1224 పోను రైతులు రూ.1836చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఇలా ఒక్కో రైతుకు మూడు బస్తాల విత్తనం ఇస్తున్నామని.. రైతులకు దాదాపుగా ప్రభుత్వం రూ.3672 సబ్సిడీ అందిస్తోందన్నారు. అయితే రైతులు విత్తనం తీసుకునేటప్పుడు నాణ్యత కచ్చితంగా చూసుకోవాలన్నారు. నాణ్యత ఎక్కడ బాగాలేకపోయినా వెంటనే వెనక్కు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాన్ని ఎవరైనా పక్కదారి పట్టిస్తే.. చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు వేరుశనగతో పాటు కచ్చితంగా నవధాన్యాలను సాగు చేయాలని సూచించారు. ప్రస్తుతం బియ్యం స్థానంలో చాలా మంది నవధాన్యాలు తింటున్నారని.. ఆరోగ్య పరంగా వీటి ప్రాధాన్యత పెరిగిందన్నారు. రైతులెవరూ వేరుశనగ, కందితో ఆగిపోవద్దని.. నవ ధాన్యాలను కూడా సాగు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

**రామగిరి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం**

రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల నాయకులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు గ్రామాల్లో ఉన్న సమస్యలను, అలాగే పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్లపట్టాలు, విద్యుత్ సమస్యల గురించి అర్జీలు ఇచ్చారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే సునీత అధికారులకు సూచించారు. మరోవైపు రామగిరి గ్రామానికి చెందిన ముత్యాలప్ప అనారోగ్యానికి గురవగా ఆయన్ని పరామర్శించారు. ముత్యాలప్ప ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. 10వేల రూపాయలు ఆర్థిక సహాయం కూడా చేశారు...

### జిల్లాలో 42 మంది బాల కార్మికులను పనిలో నుండి మరియు పోలీసు అధికారుల సహకారంతో

# బాల కార్మికులను రక్షించిన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ

**వనపర్తి :** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కలిసి నలబై రెండు మంది బాలలను బాల కార్మికత్వం నుండి రక్షించింది.ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, ( రూరల్ డెవలప్మెంట్ సొసైటీ) జిల్లా పరిపాలన మరియు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని నేడు నలబై రెండు మంది బాలలను బాల కార్మికత్వం నుండి రక్షించింది. బాల కార్మికత్వ నిర్మూలన కోసం జూన్ నెలను 'యాక్షన్ మంత్'గా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలు, సంస్థలకు ఇచ్చిన ఆదేశాల మేరకు బాల కార్మికత్వం అధికంగా ఉన్న ప్రాంతాల్లో సంయుక్త తనిఖీలు మరియు రక్షణ చర్యలు చేపట్టబడ్డాయి.ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమాల్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, చట్ట అమలు సంస్థల ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ దేశంలోని అతిపెద్ద బాలల సంరక్షణ నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ లో భాగస్వామి సంస్థగా పనిచేస్తోంది. ఈ నెట్వర్క్లో 250కు పైగా భాగస్వామ్య సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా బాలల రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాయి. రక్షించబడిన పిల్లల వయస్సు ఎనిమిది నుండి పదిహేడు సంవత్సరాల మధ్య ఉంది. వీరు అనేక నెలలుగా వివిధ వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. ప్రాథమిక విచారణలో వీరిలో చాలామంది అధిక పని గంటలు, తక్కువ వేతనాలు మరియు వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి హానికరమైన ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేయవలసి వచ్చినట్లు వెల్లడైంది.రక్షణ చర్యల అనంతరం బాధ్యులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించబడ్డాయి. అలాగే రక్షించబడిన పిల్లలకు పునరావాసం కల్పించడం, చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న పరిహారం మరియు ఇతర హక్కులు పొందేలా చర్యలు తీసుకుంటున్నారు.జూన్ నెలను బాల కార్మికత్వ వ్యతిరేక 'యాక్షన్ మంత్'గా పాటిస్తున్నారు. బాలల అక్రమ రవాణా చైల్డ్ ట్రాఫికింగ్ బాల కార్మికత్వానికి ప్రధాన కారణాల్లో ఒకటి కావడంతో, పరిపాలన, పోలీసులు మరియు గ్రామీణ స్థాయి సంస్థలు అక్రమ రవాణాదారులను మరియు వారి నెట్వర్క్ను గుర్తించేందుకు కఠిన నిఘా నిర్వహిస్తున్నాయి. ఈ కాలంలో జిల్లా పరిపాలన, పోలీసులు మరియు పౌర సమాజ సంస్థలు సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టి, బాల కార్మికత్వంలో నిమగ్నమైన అక్రమ రవాణా బాధిత పిల్లలను గుర్తించే పనిని కూడా కొనసాగిస్తాయి.ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ




డైరెక్టర్ చిన్నమ్మ తామస్ మాట్లాడుతూబాల కార్మికత్వం నుండి రక్షించబడే ప్రతి చిన్నారి విద్య, భద్రత మరియు గౌరవంతో జీవించే తన హక్కును తిరిగి పొందినట్టే. బాల కార్మికత్వం పిల్లల బాల్యాన్ని, వారి ప్రాథమిక హక్కులను హరిస్తుంది. దీనిని అత్యంత అత్యవసరంగా ఎదుర్కోవాలి. ఏ పిల్లవాడి స్థానం పనిస్థలంలో కాదు ప్రతి పిల్లవాడి స్థానం పాఠశాలలోనే. బాల కార్మికత్వం మరియు బాలల అక్రమ రవాణా పరస్పర సంబంధం కలిగి ఉన్నందున, పిల్లలను రక్షించడం, అక్రమ రవాణాను అడ్డుకోవడం మరియు రక్షించబడిన ప్రతి చిన్నారికి అవసరమైన సంరక్షణ, పునరావాసం మరియు అవకాశాలు అందేలా మేము పరిపాలన మరియు చట్ట అమలు సంస్థలతో కలిసి నిరంతరం పనిచేస్తాము అని తెలిపారు.ఈ నెట్వర్క్ యొక్క ప్రధాన బలం పరస్పర అప్రమత్తత మరియు సహకారంలో ఉంది. దేశవ్యాప్తంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్య సంస్థలు బాలల అక్రమ రవాణా కేసులపై సమాచారాన్ని పంచుకుంటూ, ఒకరికొకరు కీలక సహాయ వ్యవస్థగా పనిచేస్తున్నాయి. ఈ నెట్వర్క్ యొక్క సమాచార మార్పిడి వ్యవస్థల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను గుర్తించడం, అన్వేషించడం మరియు రక్షించడం సాధ్యమైంది.ఏప్రిల్ 2023 నుండి మార్చి 2026 వరకు ఈ నెట్వర్క్ 1,45,000 కంటే ఎక్కువ మంది పిల్లలను అక్రమ రవాణా నుండి రక్షించింది. వీరిలో చాలా మంది బాల కార్మికత్వంలోకి బలవంతంగా నెట్టబడిన చిన్నారులే.

## మోదీ 12 ఏళ్ల పాలనా స్ఫూర్తితో చీపురు పట్టి ఊడ్చి పైపుతో నీళ్లు చల్లి క్లాస్ రూంను అద్దంలా మార్చిన

**రాజన్న సిరిసిల్ల :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల కుసుమ రామయ్య జెడ్పి హెచ్ఎస్ లో స్వచ్ఛ పాఠశాల కార్యకర్తగా మారారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ పాఠశాల పేరుతో శుభ్రం చేసే పనికి శ్రీకారం చుట్టారు. తన పార్లమెంట్ పరిధిలోని ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలంటూ బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలంతా కలిసి తమ తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేశారు. సొంతంగా చీపురు తెచ్చుకుని, క్లాత్, మగ్గు, బకెట్ తెచ్చుకుని తరగతి గదులను క్లీన్ చేశారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేశారు. స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. పైపు నీళ్లతో తరగతి గదిని క్లీన్ చేశారు. ఆ తరువాత శుభ్రంగా తుడిచారు. విద్యార్థులు కూర్చునే టేబుల్ కింద దుమ్ము ధూళి లేకుండా క్లీన్ చేశారు. తరగతి గదిలోని మూలమూలకు వెళ్లి చీపురు పట్టి ఊడ్చారు. నీళ్లతో క్లీన్ చేశారు. తరగతి ఆవరణలోనూ నీళ్లు చల్లారు. నీళ్లు చల్లి తరగతి గదులను పరిశుభ్రం చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. కేంద్ర మంత్రి పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల పేరుతో తరగతి గదులను బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు శుభ్రం చేశారు. నీళ్లతో క్లీన్ చేశారు. చాలా చోట్ల కార్యకర్తలు సొంతంగా చీపురు, మగ్గు, బకెట్, క్లాత్ తీసుకొచ్చి శుభ్రం చేయడం కన్పించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ వర్గాలను కలుస్తున్నాం. అనేక సభలు, సమ్మేళనాలు నిర్వహిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా 'స్వచ్ఛ పాఠశాల పేరుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని పాఠశాలలను పరిశుభ్రం చేయాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతీంగా మన పాఠశాలను మనం శుభ్రం చేసుకుందామని కోరాం. స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారు. టీచర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొని తమ వంతు బాధ్యతను నెరవేరుస్తున్నారు. శుక్రవారం ఏ స్కూల్ ను ఎవరెవరు శుభ్రం చేయాలనే విషయంపై శుక్రవారం నే టిఫిన్ బైఠక్' నిర్వహించాం. అందులో భాగంగా పాఠశాలలను శుభ్రం చేస్తున్నాం. దీంతోపాటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ సోమవారం గ్రామాలు, మండలాల వారీగా ర్యాలీలు కూడా నిర్వహించబోతున్నాం. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నది నా సంకల్పం. అందులో భాగంగానే ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఈసారి కూడా సైకిళ్లు అందించబోతున్నాం. టెన్త్ విద్యార్థులందరికీ నా వేతనం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తా.